# రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు

**- ప్రధాన కార్యదర్శి.పి ఈ టి బి.గోపాలం**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**

మక్తల్ నియోజకవర్గశీ.తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24, 25 తేదీలలో సిద్దిపేట జిల్లా అడవి గుట్టల్లో జరిగిన రాష్ట్రస్థాయి మౌంటెన్ సైకిలింగ్ పోటీలలో తెలంగాణ 33 జిల్లాల నుండి 300 మంది సైకిలింగ్ రైడర్స్ పాల్గొన్న పోటీలలో, నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల 10 మంది బాలికలు ,7 మంది బాలురు మామూలు సైకిళ్ళతో పాల్గొని, 5లక్షల విలువ చేసే మౌంటెన్ సైకిళ్ళతో పాల్గొన్న వారితో పోటీపడి, గ్రామీణ ప్రాంతాల స్టామినాను ప్రదర్శించి 14 సంవత్సరాలలోపు బాలుర విభాగంలో మాగనూరు విద్యార్థి ఎం. దర్శన్ 10 కిలోమీటర్ల మౌంటెన్ సైకిలింగ్ పోటీలలో వెండి పథకము సాధించినారు. ముడుమాల్ విద్యార్థిని కే. అంబిక కాంస్య పథకం సాధించినది. 16 సంవత్సరాలలోపు బాలికల విభాగమున ముడుమల్ విద్యార్థిని కే .త్రివేణి కాంస్య పథకం సాధించినది. 18 సంవత్సరాల లోపు బాలికల విభాగమున మక్తల్ యాదవ నగర్ కు చెందిన మేకల హేమలత కాంస్య పథకం సాధించినదని కోచ్ బి.గోపాలం సంతోషాన్ని వ్యక్తపరిచారు. అలాగే బాలికల విభాగంలో బి. స్వాతి 4వ స్థానం, టి. అనూష 5వ స్థానం, తేజశ్రీ 6వ స్థానం, హిమజ 7వ స్థానం, అభిజ్ఞ 8వ స్థానం, మేఘన 9వ స్థానం, దీక్ష 10 వ స్థానం. బాలుర విభాగమున రమేష్ ఆరో స్థానం, నాగరాజ్ ఏడో స్థానం , సురేష్8వ స్థానం, శ్రీనివాస్ 9వ స్థానం, రవి 11వ స్థానం ,వెంకటేష్ 13 వ స్థానం పొందినట్లు బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలలో మంచి క్రీడా ప్రతిభను చాటినప్పటికీ, జాతీయస్థాయి క్రీడలలో పాల్గొనుటకు గల సమయం నిబంధనలు చేరుకోలేకపోయారు. కారణం మన



విద్యార్థులకు లక్షల ఖరీదైన మౌంటెన్ సైకిళ్లు లేకపోవడం. ప్రభుత్వము స్పందించి గ్రామీణ ప్రాంతాలలోని స్టామినా గల పేద విద్యార్థులను, క్రీడా ఆణిముత్యాలను ప్రోత్సహించినట్లయితే జాతీయ ,అంతర్జాతీయ స్థాయికి ఎదగడం జరుగుతుందని, క్రీడాకారులకు ప్రోత్సాహం లేదని బి.గోపాలం ఆవేదన వ్యక్తపరిచారు. బి.గోపాలం మాట్లాడుతూ ఇప్పటివరకు గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర స్థాయి సైకిల్ పోటీలలో 320 మంది బాలబాలికలు పాల్గొన్నారని, టి .అనూష, వినయ్ కుమార్, అంబిక రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించి, జాతీయస్థాయిలో పాల్గొన్నారని, నేను క్రీడలకు అంకితమై, నా జీతం క్రీడలకు ,క్రీడాకారులకు ఖర్చు పెడుతున్నానని ఆయన తెలిపారు.ప్రథమంగా నారాయణపేట జిల్లా సైక్లింగ్ రైడర్స్ మెడల్స్ సాధించినందులకు అందుకు కృషి చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలమును ఇండియా సైకిలింగ్ కోచ్ డాక్టర్ మాక్స్వెల్, దత్తాత్రేయ, వెంకట నరసయ్య, శ్రీనివాసులు, తెలంగాణ సైకిలింగ్ కోచులు కృష్ణ ,ధర్మతేజ్, సంజీవ్ సన్మానించి అభినందించారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ రాకతో మారనున్న నియోజకవర్గ రూపురేఖలు

**మంత్రి వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థుల ర్యాలీంద**

**మన మహతి న్యూస్ నారాయణపేట జిల్లా.**మక్తల్ నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణ శివారు గొల్లపల్లి సమీపంలో దాదాపు 200కోట్ల రూపాయలతో 25 ఎకరాల్లో భారీ ఎత్తున ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి మంత్రి వాకిటి శ్రీహరి భూమి పూజ చేసి పనులు ప్రారంభించగా... నియోజకవర్గంలోని అన్ని గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరితో పాటు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి పాలాభిషేకం చేయడం జరిగిందిమక్తల్ పట్టణంలోని స్టేడియం గ్రౌండ్ నుంచి వచ్చే పురా వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ అంబేద్కర్ చౌరస్తా వరకు వేలాది సంఖ్యలో విద్యార్థులు పెద్ద ఎత్తున ధన్యవాదాలు తెలుపుతూ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా గతంలో కేవలం గురుకులాలు ఏర్పాటు చేసి అద్దె భవనాల్లోనే వాటిని కొనసాగించారని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ కేంద్రంలో వందలాది కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించి కార్పొరేట్ స్థాయికి ధీటుగా దాదాపు 2000 మందికి పైగా విద్యార్థులు ఒకే చోట చదువుకునే విధంగా అన్ని చర్యలు చేపట్టారని అన్నారు. భవిష్యత్తులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ దేశవ్యాప్తంగా ఒక బెంచ్ మార్క్ తరహాగా మారిపోనున్నాయని కాంగ్రెస్ నేతలు జోష్యం చెబుతున్నారు. మక్తల్ నియోజకవర్గం లో అతి తొందరగానే ఇంటిగ్రేటెడ్ స్కూలు కు అనుమతులు తీసుకురావడమే కాకుండా త్వరితగతిన స్థల ఏర్పాటు భూమి పూజ చేసి అతి తక్కువ కాలంలో నిర్మాణ పనులు పూర్తిచేసుకుని అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరికి నియోజకవర్గ ప్రజల తరఫున కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అన్ని గురుకులాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విద్యార్థినిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# హనుమకొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఎల్ శశికాంత్ నాయక్ కుమారుడు అక్షిత్ చౌహాన్ లావుడియా ది హిందూ ఓ ఎన్ ఎమ్ డీసీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెస్ అండర్-7 లో ఫస్ట్ పొజిషన్ సొంతం చేసుకోవడమే కాకుండా నేషనల్ లెవల్లో ఐదవ స్థానాన్ని అందుకొన్న సందర్భంగా కంపెనీ నాయకులు చేతుల మీద చిన్న సన్మానం మరియు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

**హనుమకొండ జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి:-**

గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం కంపెనీ అధ్యక్షులు శ్రీ హర్షి జాటోత్ వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు మన ఎన్పీడీసీఎల్ సిఎండి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు తీసుకున్న సందర్భంగా వారికి వరంగల్ జిల్లా తరపున శుభాకాంక్షలు తెలుపుతూ సత్కరించడం జరిగింది అలాగే వరంగల్ జిల్లా అధ్యక్షులు బానోతు రాజశేఖర్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు డి తారా చౌదరి వరంగల్ డివిజన్ నాయకులు వాంకుడు రాజేందర్ వరంగల్ రూరల్ డివిజన్ నాయకులు వీ రవి మన గౌరవ సిఎండి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా వారికి వరంగల్ జిల్లా తరపున శుభాకాంక్షలు తెలుపుతూ మన కంపెనీ సెక్రటరీ అజ్మీర శ్రీరామ్ నాయక్ ఆధ్వర్యంలో వారిని సత్కరించడం ఆనందంగా అనిపించింది అలాగే మన హనుమకొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఎల్ శశికాంత్ నాయక్ కుమారుడు అక్షిత్ చౌహాన్ లావుడియా ది హిందూ ఓ ఎన్ ఎమ్ డీసీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెస్ అండర్-7 లో ఫస్ట్ పొజిషన్ సొంతం చేసుకోవడమే కాకుండా నేషనల్ లెవల్లో ఐదవ స్థానాన్ని అందుకొన్న సందర్భంగా కంపెనీ నాయకులు చేతుల మీద చిన్న సన్మానం మరియు శుభాకాంక్షలు తెలపడం జరిగింది...



# అరైవ్ అలైవ్ --2026" కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి కలెక్టరేట్‌లోని మెప్మా కార్యాలయంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించిన సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, రూరల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, సంగారెడ్డి టౌన్ ఎస్ఐ సర్దార్.

**సంగారెడ్డి,జనవరి 27,మన మహతి న్యూస్:**

రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజలకు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమే "అరైవ్ అలైవ్ – 2026" అని అన్నారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశానుసారం ఈ రోజు తేది: 27.01.2026 సంగారెడ్డి కలెక్టరేట్‌లోని మెప్మా కార్యాలయంలో జిల్లా మహిళా ఉద్యోగులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించవాల్సిందిగా సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకొని మీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ట్రాఫిక్ నిబంధనల గురించి అప్రమత్తం చేయాలని అన్నారు. రోడ్డు దాటేటప్పుడు ఎల్లప్పుడు జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలని సూచించారు అవగాహనకార్యక్రమంలో, మల్లేశ్వరి (డియంసి), సంధ్య (సివో), మెప్మా సభ్యులు తదితరులు హాజరయ్యారు.కార్యక్రమం ముగింపులో రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేశారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని పోలీస్ అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.






# ప్రతి ఒక్కరూ జాతీయ స్ఫూర్తిని కలిగి ఉండాలి: సర్పంచ్ పూర్ణ

**- రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ కాపాడాలి అవగాహన**

**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

పెద్దతండా పంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పెద్దతండా గ్రామ పంచాయతీలో సర్పంచ్ లావుడ్య పూర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపనతో వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో లావుడ్య పూర్ణ మాట్లాడుతూ... ఎందరో వీరుల త్యాగఫలం వీరుల త్యాగఫలం ఫలితంగా 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు సమానత్వం, న్యాయం కల్పించాలనే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో ముసాయిదా కమిటీ రెండు సంవత్సరాలు 11 నెలలు 18 రోజులపాటు కృషి చేసి ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిందని వివరించారు. ఆ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు 1950 జనవరి 26 కావడంతో ఈ దినాన్ని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.రాజ్యాంగం అనేది కేవలం చట్టాల పుస్తకమే కాకుండా ప్రతి భారత పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ తమ రంగాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఇస్మాయిల్, ఉప సర్పంచ్ భూక్యా సునీత, వార్డు సభ్యులు ధరావత్ శాంతి, ధరావత్ సురేష్, అజ్మీరా అనిత, సుధీర్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు..



# గ్రామ దేవతలు సంస్కృతికి ప్రతిబింబాలు

**- భాజపా గీతాసెల్ జిల్లా కన్వీనర్ విజయన్ గౌడ్.**

**మన మహతి న్యూస్ నారాయణపేట జిల్లా**

ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామం. గ్రామదేవతలు సంస్కృతికి ప్రతిబింబాలని ఈ ఉత్సవాలను పరిరక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భాజపా గీతాసెల్ జిల్లా కన్వీనర్ విజయన్ గౌడ్ అన్నారు. మంగళవారం బిజ్వార్ గ్రామంలో జరిగిన గ్రామ దేవత రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలకు ఆయన హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆదరణతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం గ్రామ దేవతల ఆలయాల అర్చకుల సమస్యలను పరిష్కరించాలని,ఆలయాలకు మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.జాతరలో జోగిని వ్యవస్థ,మూఢాచారాలకు గ్రామస్తులు దూరంగా ఉండటం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు గౌడ్,మహేష్ గౌడ్,గుడిసె రాజప్ప,తులసి దాస్,మహేందర్ గౌడ్ నరసింహులు గౌడ్,రామలింగం గౌడ్,రాము గౌడ్,సత్యనారాయణ గౌడ్,పత్తి ఆంజనేయులు,శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జరుపుల మోహన్ నాయక్ ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ ఆదేశాలతో.



**భూపాలపల్లి జిల్లా గొల్ల బుద్ధారం న్యూ తండా మహతి న్యూస్ జనవరి 27:-**గొల్ల బుద్ధారం న్యూ తండా బీటీ రోడ్డును ప్రారంభించిన లంబాడి తండా( బి) సర్పంచ్ అజ్మీర జయపాల్ , ఉప సర్పంచ్ ఠాకూర్ మాజీ సర్పంచ్ లావుడియా దాసు నాయక్ అజ్మీర గోపి నాయక్, జరుపుల దన్ సింగ్ నాయక్, రంజిత్ నాయక్, లావుడియా గోపాల్ నాయక్,సత్రం, రవి, సందీప్,యువజన సంఘాలు శ్రీకాంత్, బాబురాం,రవీందర్, మొదలైన వారు గ్రామ పెద్ద మనుషులు బీటి రోడ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# కోల్పూర్ గ్రామంలో గజలమ్మ జాతర.రథోత్సవ. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం.కోల్పూర్ గ్రామంలో గజ్జలమ్మ జాతర మహోత్సవ సందర్భంగా మంగళవారం రోజున. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న .మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు. గ్రామ పెద్దలు. భక్తులు. తదితరులు. పాల్గొన్నారు

# సంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపుపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆందోళన.



**సంగారెడ్డి, జనవరి 27,మన మహతి న్యూస్:**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గత మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఒసబ్? రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పటాన్?చెరు మండలం కర్ధనూర్ గ్రామానికి తరలించాలన్న ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్, హౌసింగ్ ఓ ఐటీ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ లేఖ రాశారు. సంగారెడ్డీ జిల్లా కేంద్రం కావడంతో అన్ని జిల్లా స్థాయి కార్యాలయాలు ఇక్కడే కొనసాగాలని పరిపాలనా నిబంధనలు స్పష్టంగా పేర్కొంటున్నాయని ఆయన లేఖలో తెలిపారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సంగారెడ్డిలో ఉండటం వల్ల ప్రజలకు సులభంగా అందుబాటులో ఉందని, దీనిని మారిస్తే వృద్ధులు, మహిళలు, రైతులు, దినసరి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యాలయం తరలింపుతో ప్రయాణ దూరం పెరిగి, అదనపు ఖర్చులు, సమయ నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు.ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రజల ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడుతుందని, ప్రభుత్వ సేవల సాఫీగా అందడంలో ఆటంకాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.అందువల్ల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంగారెడ్డి నుంచే కొనసాగించేలా నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని మంత్రికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ లేఖ ప్రతిని సంగారెడ్డి జిల్లా కలెక్టర్?కు కూడా పంపించారు

# ఘనంగా నవభారత్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు




**మన మహతి న్యూస్ ప్రతినిధి (బి.వి.ఎస్.ఎన్.మూర్తి)పాల్వంచ:** పాల్వంచ పట్టణంలోని నవభారత్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభకు వేదికగా నిలిచిన ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది.ఈ వేడుకలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, నాటికలు, పాటలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.వివిధ విద్యా,క్రీడా, సాంస్కృతిక విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి వారికి బహుమతులు, సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి ప్రోత్సహించారు. విద్యార్థుల విజయాలు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.కే.ప్రసాద్ మాట్లాడుతూ, కేవలం చదువుతోనే కాకుండా సర్వతోముఖ అభివృద్ధి సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల విజయంలో తల్లిదండ్రుల సహకారం కీలకమని పేర్కొన్నారు. ఈ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు,వారి సృజనాత్మకతకు మరింత ఊతమిచ్చాయని పలువురు అభిప్రాయపడ్డారు.కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో నవభారత్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు పాల్వంచలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాదు, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నందున తేది 27-1-2026 సాయంత్రం నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి ననుసరించి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మన మహతి న్యూస్ జనవరి 27 ప్రతినిధి:-** మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాదు, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నందున తేది 27-1-2026 సాయంత్రం నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి ననుసరించి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. తేది 28-1-2026 నుండి 30-1-2026 వరకు నామినేషన్లు స్వీకరించబడతాయని, నామినేషన్ల స్క్రూటిని తేది 31-1-2026 నుండి నిర్వహించి అనంతరం తేది 3-2-2026న మధ్యాహ్నం 3.00 గంటల వరకు అభ్యర్థులు విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంటుందని, తుది జాబితా అదేరోజు ప్రకటిస్తారని తెలిపారు. తేది. 11-2-2026 పోలింగ్ జరుగుతుందని, కౌంటింగ్ 13-2-2026న జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ, శాంతిభద్రతలను కాపాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్టంగా అమలు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని తెలిపారు

# 5 రోజుల బ్యాంకింగ్ విధానాన్ని తక్షణం అమలు చేయాలి

**- కొత్తగూడెంలో బ్యాంకు ఉద్యోగుల భారీ ర్యాలీ**

**- పని--వ్యక్తిగత జీవన సమతుల్యత అవసరం**

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పరిధిలోని సూపర్ బజార్ సెంటర్ నందు సోమవారం 5 రోజుల బ్యాంకింగ్ విధానాన్ని వెంటనే అమలు చేయాలనే డిమాండ్‌తో బ్యాంకు ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీని ఉద్దేశించి కె.శ్రీకాంత్ ప్రాంతీయ కార్యదర్శి,ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్,భవానీ శంకర్ కార్యదర్శి,ఎస్?బీఐ యూనియన్,ఈ.శాంతి ఆర్గనైజింగ్ సెక్రటరీ,టిసిసిబిఇఎ,వి.కృష్ణారావు కార్యదర్శి,డీసీసీబీ,శ్రీకాంత్ కార్యదర్శి,యూనియన్ బ్యాంక్ ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బ్యాంకు ఉద్యోగులపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించి,పని--వ్యక్తిగత జీవన సమతుల్యత సాధించాలంటే 5 రోజుల బ్యాంకింగ్ విధానం అత్యవసరమని స్పష్టం చేశారు. ఈ విధానం ఉద్యోగులకే కాకుండా ప్రజలకు కూడా మేలు చేసే నిర్ణయమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్?ను అమలు చేయాలని వారు కోరారు




# లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీలో పలు అంశాలపై గ్రామసభ



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** భద్రాద్రి జిల్లా లక్ష్మీ దేవి పల్లి మండలం లోని లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, పింఛన్లు, ఉపాధి హామీ పనులు తదితర పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను గ్రామస్థులు సభలో ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గ్రామపంచాయతీ అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి అనిత ఉప సర్పంచ్ మహేష్, సెక్రెటరీ సాంబయ్య, డాక్టర్ పుష్ప భారతి,వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్ లు మరియు గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కీసరలో మండల స్థాయి ‘సీఎం కప్--2026’ క్రీడా పోటీలు

**- జనవరి 29న లాంఛనంగా ప్రారంభం**



**మన పహతి న్యూస్ / మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జనవరి 27:** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న మండల స్థాయి ‘సీఎం కప్--2026’ క్రీడా పోటీలకు కీసర వేదిక కానుంది. ఈ నెల 29వ తేదీ ఉదయం 10:30 గంటలకు కీసరగుట్టలోని తెలంగాణ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ పోటీలను కీసర మండల తహసిల్దార్ అధ్యక్షతన లాంఛనంగా ప్రారంభించనున్నట్లు మండల విద్యాధికారి ఎం. జమదగ్ని ఒక ప్రకటనలో తెలిపారు.మూడు రోజుల పాటు క్రీడా సంబరంఈ నెల 29 నుంచి 31 వరకు మూడు రోజుల పాటు మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పీడీలు, పీఈటీల పర్యవేక్షణలో కింది ఐదు ప్రధాన క్రీడాంశాల్లో పోటీలు జరగనున్నాయి:కబడ్డీ ఖో-ఖో వాలీబాల్ క్యారమ్స్ చెస్ ఎంపిక విధానం -- తదుపరి స్థాయిలుమండల స్థాయిలో ప్రతిభ చూపి విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు తదుపరి స్థాయిల్లో పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని అధికారులు తెలిపారునియోజకవర్గ స్థాయి పోటీలు: ఫిబ్రవరి 3 నుంచి 5 వరకురాష్ట్ర స్థాయి పోటీలు: ఫిబ్రవరి 12 నుంచి నిర్వహించనున్నారు క్రీడాకారులకు సూచనలు ౼టీల్లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఈ క్రింది ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని అధికారులు సూచించారు:వయసు ధ్రువీకరణ పత్రంఎస్సెస్సీ మెమోఆధార్ కార్డు జిరాక్స్ పాస్?పోర్ట్ సైజు ఫోటోలుమండలంలోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను చాటి ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని మండల విద్యాధికారి. జమదగ్ని ఆకాంక్షించారు.

# లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండలో బయోచార్ తయారీకి ఏర్పాట్లు

**మన మహతి న్యూస్ లక్ష్మీదేవిపల్లి** లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ గ్రామంలో ప్రయోగాత్మకంగా




చేపడుతున్న బయోచార్ తయారీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించనున్నారు. కలెక్టర్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని,మంగళవారం కారుకొండ తెలగ రామవరం గ్రామంలో ఏర్పాటు చేయనున్న బయోచార్ తయారీ విధానం స్థలాన్ని అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా బయోచార్ తయారీకి అవసరమైన వ్యర్థ కర్ర ముక్కలు,గోమూత్రం తదితర సామాగ్రిని సమకూర్చారు.అనంతరం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని తెలగ రామవరం గ్రామంలో మునగ తోట సాగును లక్ష్మీదేవిపల్లి మండల అభివృద్ధి అధికారి జి.సుస్మిత పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్,ఈ సి సత్యనారాయణ,పంచాయతీ కార్యదర్శి ఓదె లక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ విడుదల.

**ం- నిజామాబాద్ నగర పాలక సంస్థ మీడియా ప్రకటన**



Annexure – I
2nd Ordinary Elections to Municipalities and Municipal Corporations, 2026
ELECTION SCHEDULE

| Sl. No. | ELECTION PROGRAMME | DATE |
| --- | --- | --- |
| 1 | (a) Date of issue of Election Notice by Returning Officer under sub-section 4 of section 195 of TM Act, 2019 duly mentioning the Reservation status of Wards | 28.01.2026 (Wednesday) (From this date onwards Nominations are received by Returning Officers from 10.30 AM to 5.00 PM) |
| | (b) Display of ward wise Electoral Rolls of ULBs by Returning Officer under Rule 4 of Telangana Municipalities and Municipal Corporations (Conduct of Elections) Rules, 2019 | 28.01.2026 (Wednesday) |
| 2 | Last date for filing Nominations | 30.01.2026 (Friday) (Upto to 5.00 PM) |
| 3 | Date of Scrutiny of Nominations | 31.01.2026 (Saturday) (from 11.00 AM onwards) |
| 4 | Date of publication of validly nominated candidates | 31.01.2026 (Saturday) (immediately after completion of scrutiny of nominations) |
| 5 | Date for appeal against rejection of nomination before the District Election Authority or Additional District Election Authority/ Deputy District Election Authority as authorized by District Election Authority concerned | 01.02.2026 (Sunday) (Upto to 5.00 PM) |
| 6 | Date for Disposal of appeal | 02.02.2026 (Monday) (Before 5.00 PM) |
| 7 | Last date for withdrawal of candidature | 03.02.2026 (Tuesday) (Upto 3:00 PM) |
| 8 | Date for Publication of final list of contesting candidates. | 03.02.2026 (Tuesday) (After 3:00 PM) |
| 9 | Date of Poll | 11.02.2026 (Wednesday) (From 7:00 AM to 5:00 PM) |
| 10 | Date of Re-Poll, if any | 12.02.2026 (Thursday) |
| 11 | Date of Counting of votes | 13.02.2026 (Friday) (From 8.00 AM onwards) |
| 12 | Date of declaration of results | Soon after the completion of counting of votes |

**మన మహతి న్యూస్ మండల ప్రతినిధి నిజామాబాద్ జనవరి 28: –** త్వరలో జరగబోయే తెలంగాణ మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ లకు సంబంధించిన ఎలక్షన్ షెడ్యూల్ నోటిఫికేషన్ ను నిజామాబాద్ నగరపాలక సంస్థ మంగళవారం రోజు మీడియాకు విడుదల చేయడం జరిగింది. ఈ యొక్క ఎన్నికల షెడ్యూల్ ప్రకారం తేదీ 28 జనవరి 2026 బుధవారం రోజు నుండి నిజామాబాద్ నగర పాలక సంస్థ మరియు నిజామాబాద్ జిల్లా లోని ఇతర రెవెన్యూ డివిజన్లలోని మున్సిపాలిటీలలో ఉదయము 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న ఆయా పార్టీల అభ్యర్థులు మరియు ఇండిపెండెంట్ అభ్యర్థుల యొక్క నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, మరియు అదే రోజు ఆయా వార్డుల మరియు డివిజన్లోని ఓటర్ల ఎలక్ట్రోల్ రోల్స్ ను ఆయా ప్రాంతాలలో ఉన్న సంబంధిత నామినేషన్లు స్వీకరించే కార్యాలయాల నందు మరియు మున్సిపల్ కార్యాలయం నందు ఉన్న నోటీస్ బోర్డ్ ల లో ప్రదర్శించడం జరుగుతుందని ఈ యొక్క ఎన్నికల నోటిఫికేషన్ లో తెలపడం జరిగింది, అదే విధంగా తేదీ 30 జనవరి శుక్రవారం సాయంత్రం ఐదు గంటల లోపు వచ్చే నామినేషన్లను మాత్రమే స్వీకరించడం జరుగుతుందని తేదీ 30 జనవరి రోజు ఆయా అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించడానికి చివరి తేదీగా నిర్ణయించినట్టు ఈ యొక్క ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటనలో తెలిపారు మరియు తేదీ 31 జనవరి శనివారం రోజు ఉదయం 11 గంటల నుండి ఆయా అభ్యర్థులు ధాఖలు చేసిన నామినేషన్ల స్క్రూటిని జరుగుతుందని మరియు తదుపరి వెంటనే నామినేషన్ల స్క్రూ టీని ముగీయగానే తేదీ 31 జనవరి రోజు నామినేషన్లు దాఖలు చేసిన ఆయా అభ్యర్థుల చివరి జాబితాను విడుదల చేయడం జరుగుతుందని ఈ యొక్క ప్రకటనలో తెలపడం జరిగింది, మరియు తేదీ ఒకటి ఫిబ్రవరి 2026 ఆదివారం రోజు సాయంత్రం ఐదు గంటల లోపు తమ నామినేషన్ల బహిష్కరణకు గురైన అభ్యర్థులు సంబంధిత జిల్లా ఎన్నికల అధికారుల ముందు అప్పిలు చేసుకోవడానికి సమయం నిర్ధారించినట్టు ఈ యొక్క ప్రకటనలో తెలపడం జరిగింది, మరియు తేదీ రెండో ఫిబ్రవరి సోమవారం సాయంత్రం ఐదు గంటల లోపు నామినేషన్ల బహిష్కరణకు గురైన అభ్యర్థుల యొక్క అప్పీలును పరిష్కరించి తుది జాబితా ఖాయం చేయడం జరుగుతుందని, మరియు తేదీ మూడు ఫిబ్రవరి మంగళవారము సాయంత్రం మూడు గంటల లోపు, ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆయా పార్టీల అభ్యర్థులు మరియు ఇండిపెండెంట్ అభ్యర్థులు తాము దాఖలు చేసిన నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి చివరి సమయంగా నిర్ధారించడం జరిగిందని ఈ యొక్క ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ప్రకటనలో తెలపడం జరిగింది, ఇదే రోజు (మూడు ఫిబ్రవరి 2026) చివరగా సమయం మూడు గంటల లోపు, నామినేషన్లు ఖరారు అయిన అభ్యర్థుల తుది జాబితాను సంబంధిత ఎన్నికల కమిషన్ కార్యాలయాల్లో మరియు మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ ప్రదర్శన చేయడం జరుగుతుందని ఈ యొక్క ప్రకటనలో తెలిపారు. కాగా తేదీ 11 ఫిబ్రవరి రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్లలో ఉదయము ఏడు గంటల నుండి సాయంత్రం 5:00 వరకు ఓటు హక్కు ఉన్న అందరికీ ఓటు వేసి అవకాశం ఇవ్వబడుతుందని ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని సాయంత్రం ఐదు గంటల వరకు లైన్లో నిల్చున్న ఓటర్లందరికి ఓటు వేసే అవకాశం ఇవ్వబడుతుందని, ఎలక్షన్ కమిషన్ ద్వారా మీడియాకు విడుదల చేసిన ఈ యొక్క ప్రకటనలో తెలపడం జరిగింది.

ఇక చివరగా తేదీ 12 ఫిబ్రవరి రోజు రీ పోలింగ్ అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, చివరగా తేదీ 13 ఫిబ్రవరి 206 రోజు ఓట్ల లెక్కింపు ప్రక్రియ మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల తుది ఫలితాన్ని విడుదల చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ఐ. రాణి కుముదిని మీడియాకు విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్ ప్రకటనలో తెలపడం జరిగింది.

# జీతాల కోసం రూ.కోట్లలో అప్పులు మరి లాభాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి

**సింగరేణి :**సంస్థ చూపుతున్న లాభాల గణాంకాలు, ఆర్థిక పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం లోతుగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. నెల నెలా ఉద్యోగుల జీతాలకు, నిర్వహణ వ్యయాలకు చెల్లించడానికే సొమ్ముల్లేక బ్యాంకుల నుంచి ఓవర్‌డ్రాఫ్ట్ పేరిట ఒక్కో నెలలో రూ.200 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు అప్పులు తెస్తున్న ఈ సంస్థకు, రూ.వేల కోట్ల లాభాలు ఎక్కడి నుంచి వస్తున్నాయని కేంద్ర బొగ్గు శాఖ ఆరా తీసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.సింగరేణి వాటా 10 శాతం కూడా లేదు : పదేళ్లుగా ఈ సంస్థ బయటికి చూపుతున్న ఆర్థిక గణాంకాలు, ప్రకటిస్తున్న లాభాల్లో వాస్తవాలన్నీ సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దేశంలోని అన్ని బొగ్గు కంపెనీల మొత్తం ఉత్పత్తిలో సింగరేణి వాటా 10 శాతం కూడా లేదు. పైగా కోల్? ఇండియా, మహానది కోల్‌ఫీల్డ్స్ వంటి ప్రధాన కంపెనీల బొగ్గు రేటు కన్నా సింగరేణి వసూలు చేస్తున్న ధర 100 శాతం అధికంగా ఉంటోంది. ఇంత భారీగా ధరలు వసూలు చేస్తున్న సంస్థ, నెలనెలా బ్యాంకుల నుంచి రుణాలు ఎందుకు తెస్తోందని కేంద్రం ఆరా తీసినట్లు తెలుస్తోందిసింగరేణి సంస్థలో రూ. కోట్లలో అప్పులు - మరి లాభాలు ఎక్కడి నుంచి వస్తున్నాయని కేంద్రం ఆరా! విద్యుదుత్పత్తి సంస్థలపై ఆర్థిక భారం : సింగరేణి నుంచి ఇంత ఎక్కువ ధరలకు బొగ్గును కొంటున్న తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల విద్యుదుత్పత్తి సంస్థలపైనా అధిక ఆర్థికభారం పడుతోందని కేంద్ర విద్యుత్‌శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ అధిక ధరలతో సగటు విద్యుదుత్పత్తి వ్యయం పెరిగి అంతిమంగా ప్రజలు చెల్లిస్తున్న కరెంటు ఛార్జీలపైనే ప్రభావం పడుతోందని భావించినట్లు




తెలిపింది.అత్యధికంగా తెలంగాణ జెన్‌కోకే : దక్షిణాది రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థలకు, ఎన్టీపీసీ ప్లాంట్లకు సింగరేణి బొగ్గు విక్రయిస్తోంది. సంబంధిత బిల్లులను మాత్రం వసూలు చేయలేకపోతోంది. ప్రస్తుతం తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకల విద్యుదుత్పత్తి సంస్థలు రూ.51,149 కోట్ల బిల్లులను సింగరేణికి బకాయి పెట్టినట్లు కేంద్రం గుర్తించింది. వీటిలో అత్యధికంగా తెలంగాణ జెన్?కో నుంచి రూ.20,952 కోట్లు, ఇదే రాష్ట్రానికి చెందిన డిస్కంల నుంచి రూ.27,379 కోట్లు సింగరేణికి పదేళ్లుగా బకాయి పడ్డాయి.మరి కారణం ఇదేనా! : సింగరేణికి మంచిర్యాల జిల్లా పెగడపల్లిలో 1,200 మెగావాట్ల విద్యుదుత్పత్తి కేంద్రం ఉంది. ఇక్కడ ఉత్పత్తి చేస్తున్న కరెంటు మొత్తాన్ని తెలంగాణ డిస్కంలకే విక్రయిస్తున్నా, ఈ బిల్లులను ఎందుకు వసూలు చేయడం లేదని కేంద్రం ప్రశ్నించినట్లు సమాచారం. కేంద్ర విద్యుత్?శాఖ నిబంధనల ప్రకారం కరెంటు సరఫరా చేసిన తర్వాత నెలవారీగా బిల్లును చెల్లించాలని విద్యుత్కేంద్రం నుంచి డిస్కంకు నోటీసు జారీ చేయాలి. ఇది అందుకున్న 90 రోజుల్లోగా ఏ డిస్కం అయినా తప్పనిసరిగా మొత్తం బిల్లు కట్టాల్సిందే. లేకుంటే కరెంటు ఉత్పత్తి, సరఫరా నిలిపివేసే అధికారం విద్యుత్కేంద్రానికి ఉంటుంది. కానీ, సింగరేణితో పాటు తెలంగాణ డిస్కంలు రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోనే ఉండటంతో కరెంటు సరఫరా నిలిపివేయకుండా కొనసాగిస్తున్నందునే డిస్కంల నుంచి రావాల్సిన బకాయిలు రూ.27,379 కోట్లకు చేరాయి.ఇన్ని బకాయిలుండగా నిధులెలా? : ఇలాగే బొగ్గు కొన్న తెలంగాణ జెన్‌కో కూడా రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నందునే రూ.20,952 కోట్లు చెల్లించకున్నా బొగ్గు సరఫరా నిలిపివేయలేకపోతున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. ఈ స్థాయిలో బకాయిలుంటే ఇక వ్యాపార విస్తరణకు నిధులెక్కడి నుంచి సర్దుబాటు చేస్తారని, లాభాలు ఎలా చూపిస్తున్నారని సింగరేణి అధికారులను కేంద్రం ప్రశ్నించినట్లు సమాచారం. బొగ్గు, కరెంటు ఉత్పత్తి, విక్రయాలు, బిల్లుల వసూళ్లన్నీ పక్కాగా ఉన్నట్లు రికార్డుల్లో రాస్తూ లాభాలు చూపుతున్న సింగరేణి సంస్థ అభివృద్ధి, వ్యాపార విస్తరణ, నెలనెలా జీతాలు, నిర్వహణ ఖర్చులకు అప్పులు తెస్తూ బ్యాంకులకు వడ్డీలు చెల్లిస్తోందని అధికారవర్గాలు తెలిపాయి.

# అసంపూర్తి పనులు పూర్తి కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి

**చండూరు, జనవరి 27 :** అసంపూర్తి పనులు పూర్తి కావాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం చండూరు మున్సిపాలి టీలో చండూరు మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయకర్త, సూర్యాపేట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్‌తో కలిసి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అనే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మున్సిపాలిటీలో కార్యకర్తలు, నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభమై నేటికీ అసంపూర్తిగా వున్న దోభి ఘాట్, సమీకృత మార్కెట్, మున్సిపల్ భవనం, స్మశాన వాటిక అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. నియోజక వర్గ ప్రజలకు బీరు, బిర్యాని రాజకీయాలు పరిచయం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు మద్యం అమ్మకాలపై నిబంధనలు పెట్టడం విడ్డురంగా ఉందన్నారు.మద్యం అమ్మకాల సమయంపై ప్రభుత్వంతో మాట్లాడకుండా తన గుండాలతో వైన్స్ లపై దాడులు చేయించడం ఎందుకని ప్రశ్నించారు. రాని మంత్రి పదవి గురించి పదే పదే మాట్లాడటం కంటే యూరియా, పెన్షన్లు, యువతులకు ఇస్తామన్నా స్కూటీలు, పద్మశాలీల రుణ మాఫీ, త్రిఫ్ట్ రంగులు, నూలుపై సబ్సిడీలపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. తమ పార్టీ కార్యకర్తలను, ప్రజా ప్రతినిధులను బెదిరించి కాంగ్రె స్‌లో చెర్చుకోవడానికి ఎమ్మెల్యే ప్రయత్నిస్తుండని, ఉద్యమ పార్టీలో ఉన్న తాము అటువంటి బెదిరిం పులకు బయపడమన్నారు. రాష్ట్రంలో తక్కువ జనాభా ఉన్న చండూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చండూరు రూపురేఖలు మార్చాలని రూ.40 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. త?మ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రారంబించిన ఆయా పనులను ప్రస్తుత ఎమ్మెల్యే నేటికీ పూర్తి చేయలేకపోయారన్నారు. మున్సిపల్ ప్రజల తాగునీటి సమస్యను తీర్చడానికి రూ.12 కోట్ల అమృత్ నిధులు మంజూరు చేయించిన?ట్లు చెప్పారు. 30 పడకల ఆస్పత్రికి నిధులు మంజూరు చేసినా నేటికీ పనులు ప్రారంభించలేదు కానీ వంద పడకల ఆస్పత్రి అంటూ ఎమ్మెల్యే ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. తన రాజీనామా ద్వారానే నియోజకవర్గానికి వచ్చాయంటున్న ఎమ్మెల్యే దమ్ముంటే మళ్లీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



# కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం లేదు

## - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**వరంగల్:** వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలంలేదని రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం వర్ధన్నపేట మున్సిపలిటి 10 డివిజన్ మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్ సహ మరో 50మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి దయాకర్‌రావు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా కేసిఆర్? వైపు చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండ ప్రజలలో విశ్వాసం కోల్పోతుందన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు.



అధికారంలోకి వచ్చి రేండేళ్ళు గడిచిన్పటికి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలను పట్టించుకోని ఎమ్మెల్యే కేఆర్? నాగరాజు మున్సిపల్ ఎన్నికల ముందు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం విడ్డురంగా ఉందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెప్పుతారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఒక్కటి లేదని ఎం మోహంతో ఎన్నికల్లో ఓట్లు అడుగుతారని ఎద్దెవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గోధుమల మధు, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ చింతల యాదగిరి, మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపిపి అప్పారావు, సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, వార్డుల ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో నామినేషన్ల అవకతకలకు పాల్పడిన అభ్యర్థులపై కేసులు నమోదు చేయాలి

**టేకులపల్లి, జనవరి 27 :** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని సులానగర్ పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల సమర్పణలో అవకతవకలకు పాల్పడి విజయం సాధించిన ముగ్గురు అభ్యర్థులపై కేసులు నమోదు చేయాలని సులానగర్ గ్రామస్తుడు నరసింగం చరణ్ కుమార్ అన్నారు. టేకులపల్లి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సులానగర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నేర చరిత్ర, అభి యోగాలు కలిగి ఉన్న అభ్యర్థులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్టేజ్1లో కుమ్మకై య్యారని తెలి పారు. నామినేషన్ పత్రాల్లో ఏ కేసులు లేవని, వారిపై ఉన్న కేసుల వివరాలు బహిర్గ తం చేయ కుండా ఎన్నికల్లో పోటీకి అర్హత సాధించి అక్రమ విజయం సాధించారన్నారు. అభ్యర్థుల నేర చరిత్ర కు సంబంధించిన ఆధారలతో టేకులపల్లి ఎస్ హేచ్ ఓ, పోలీస్ ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు ఇచ్చినా నేటి వరకు ఎటువంటి కేసులు నమోదు చేయలేదని ఆరోపించారు.సులానగర్ పంచాయతీలో సర్పంచ్ గుగులోత్ లక్ష్మా నాయక్, ఉప సర్పంచ్ చెన్నయ్య, 5వ వార్డు మెంబర్ బానోత్ సరిలాల్ తమ నామినేషన్ పత్రాల్లో పేజీ నెంబర్ 5 వారిపై నేరాలు లేవని, పేజి నెంబర్ 11లో ఏ విషయాన్ని రహస్య పరచలేదని ఇద్దరు సాక్షులు కూడా సెల్ఫ్ డిక్లరేషన్ పై సంతకం చేశారన్నారు. నేర చరిత్ర కలిగిన వారికి సాక్షి సంతకాలు పెట్టిన వారిపై గత నెల 24 నుండి పలుమార్లు ఫిర్యాదులు చేసి ఇల్లెందు కోర్టు నుండి ఈ నెల 11న రిఫర్ అయి నప్పటికి టేకులపల్లి పోలీసులు, ఎస్ఎచ్ఓ స్పందించ?లేదని ఆరోపించారు. న్యాయస్థానం సూచ‌నలు పరిగణలోకి తీసుకుని వెంకటనే నేరస్తులపై కేసు నమోదు చేయాలని ఆయ?న డిమాండ్ చేశారు.



# ధిక ఫీజులతో దోచుకుంటున్నారు అంతా దొంగలే

**నల్లగొండ, జనవరి 27:** కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే సదరు స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్‌లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తా'.'నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతా. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్?లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు.



# సంగారెడ్డి రిజిస్ట్రార్ ఆఫీస్‌ను తరలిస్తే ఊరుకునేది లేద జగ్గారెడ్డి వార్నింగ్

**సంగారెడ్డి, జనవరి 27:** సంగారెడ్డి జిల్లాలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల తరలింపు విషయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి రిజిస్ట్రేషన్ శాఖ అధికారులపై ఆయన మండిపడ్డారు. అక్కడి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాల యాన్ని 'ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం' పేరుతో పఠాన్‌చెరు నియోజకవర్గం కర్ధనూర్‌కు తరలించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రంగా వ్యతిరేకించారు.సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరో చోటికి తరలిస్తే ఊరుకోనని జగ్గారెడ్డి హెచ్చరించారు. అవసరమైతే అక్కడ ఉన్న పఠాన్‌చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పఠాన్‌చెరుకు తీసుకెళ్లవచ్చని సూచించారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ(రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితోఖ అధికారులు 'ఇది కేవలం సూచన కాదు.. హెచ్చరికగా పరిగణించాలి' అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.



# 'అర్రివ్ అలైవ్'.. సురక్షిత ప్రయాణమే లక్ష్యం

**ఘట్‌కేసర్ జిహెచ్‌ఎంసి కార్యాలయంలో 'డ్రైవర్స్ డే' వేడుకలు**

**- నిర్లక్ష్యపు డ్రైవింగే ప్రమాదాలకు మూలం: ఇన్?స్పెక్టర్ ఎం. బాలస్వామి**


**- సిబ్బందితో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించిన డిసి వాణి, పోలీసులు**






**మన మహతి న్యూస్ / మేడ్చల్ జిల్లా ఘట్?కేసర్ సర్కిల్ జనవరి 27**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని ఘట్‌కేసర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో పోలీసులు, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా 'అ్రివ్ అలైవ్ -- డ్రైవర్స్ డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి ఏ. వాణి మరియు ఘట్?కేసర్ ఇన్?స్పెక్టర్ ఎం. బాలస్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి, డ్రైవర్లకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు.అతివేగం.. ఆపదకు సంకేతం:ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఎం. బాలస్వామి మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో మెజారిటీ ప్రమాదాలు డ్రైవర్ల నిర్లక్ష్యం వల్లే సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం ఆత్మహత్యతో సమానమని హెచ్చరించారు. హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని పిలుపునిచ్చారు.ప్రతిజ్ఞ చేసిన అధికారులు, సిబ్బంది:ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలనే ఉద్దేశంతో పోలీసులు 'అ్రివ్ అలైవ్' నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వాణి మాట్లాడుతూ.. రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ఇలాంటి సదస్సులు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. అనంతరం రోడ్డు నిబంధనలను అతిక్రమించబోమని అధికారులందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గీతంలో బిగ్ డేటా అనలిటిక్స్ పై కార్యశాల





**సంగారెడ్డి, జనవరి 27,మన మహతి న్యూస్:**గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఎంటెక్ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న రెండు రోజుల 'బిగ్ డేటా అనలిటిక్స్: ఆచరణాత్మక శిక్షణ' మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యశాలను ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ నిర్వహిస్తుండగా, నాగపూర్ ప్రభుత్వ కళాశాలలోని సీఎస్ఈ విభాగం ఆచార్యుడు డాక్టర్ కమలాకాంత్ లక్షణ్ బవాంకులే ప్రధాన వక్తగా పాల్గొంటున్నారు. హడూప్ ఉపయోగించి డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ పై విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించడం దీని లక్ష్యమన్నారు. ఈ శిక్షణలో భాగంగా, ప్రాథమిక భావనలు, సిస్టమ్ రూపకల్పన, ఆచణాత్మక వ్యాయామాలపై దృష్టి సారిస్తున్నారు. ఇందులో పాల్గొనేవారు బిగ్ డేటా ప్రాసెసింగ్, డిస్ట్రిబ్యూటెడ్ సిస్టమ్ డిజైన్ పై సమగ్ర అవగాహన పొందుతారని తెలియజేశారు.

# మేడారంలో ఈసారి 600 హుండీలు

**వరంగల్:** మేడారం)సమ్మక్క సారలమ్మ జాతరలో ఈసారి 600 హుండీలను ఏర్పాటు చేస్తున్నారు. గత జాతరలో 470 హుండీలను ఏర్పాటు చేశారు. వనదేవతల గద్దెల ప్రాంగణం పెరగడంతో ఆ మేరకు హుండీల సంఖ్యను పెంచాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు. వీటికి పోలీసు శాఖ కూడా అనుమతి ఇచ్చింది. ఇది వరకు సమ్మక్క, సారలమ్మ జాతర గద్దెల ప్రాంగణం చిన్నదిగా ఉండేది. జాతర జరిగిన మూడు రోజులు భక్తులతో క్రిక్కిరిసి పోయేది. దీనితో హుండీలను ఏర్పాటు చేయడానికి చాలినంత స్థలం ఉండేది కాదు. ఈ సారి అలాంటి పరిస్థితి ఉండదు. రూ101 కోట్ల వ్యయంతో తల్లుల గెద్దలను ఆధునీకరించారు. గద్దెల ప్రాంగణాలను గతంలో కన్నా విస్తరించారు. శిలాస్థంభాలతో సుందరీకరించారు. ఈ దృష్ట్యా ఈ సారి హుండీలను 600 వరకు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.క్యూఆర్‌కోడ్ ద్వారా..గత జాతర వరకు భక్తులు తమ కానుకల ను హుండీలో మాత్రమే వేసే అవకాశం ఉం డేది. ఈసారి డిజిటల్? పేమెంట్ల అవకాశం కల్పించారు. జాతర



ప్రాంగణంలో క్యూఆర్ కోడ్‌లను అందుబాటులో ఉంచారు. భక్తులు స్కాన్ చేసి తమ కానుకలను నగుదు రూపంలో ఫోన్? ద్వారా చెల్లించవచ్చు. దీంతో సాంప్రదాయిక గిరిజన జాతర ఆధునికతను సంతరించుకున్నట్లయింది.తగ్గుతున్న బెల్లం కొనుగోళ్లుమేడారం జాతర అంటే బంగారం (బెల్లం). జాతర వచ్చిందంటే బెల్లం కొనుగోళ్లు జోరుగా సాగుతాయి. కోరిన కోర్కెలు నెరవేరితే నిలువెత్తు బంగారం ఇస్తామని మొక్కుకోవడం ఆనవాయితీ. తులాభారం వేసి నిలువెత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించేవారు. కానీ ఇప్పుడు ట్రెండ్? మారింది. భక్తులు నిలువెత్తు బంగారం చెల్లిస్తామన్న మొక్కును చెల్లించుకుంటున్నా రు కానీ అదిపూర్తిగా బెల్లం రూపంలో కాదు. భక్తు లు ఇది వరకటిలా తమ బరువును బట్టి తూగే బెల్లాన్ని మొత్తంగా కొనడంలేదు. మొత్తం బరు వులో తూగే బెల్లంలో ఒకటింట మూడో వంతు బెల్లం కొని మిగతా మొత్తాన్ని ఆ విలువ మేర కు నగదు రూపంలో హుండీలో వేస్తున్నారు. దీని వల్ల బెల్లాన్ని గద్దెల వరకు మోసుకు వెళ్లే శ్రమ తగ్గడమే కాకుండా అంత బెల్లాన్ని పంచిపెట్టడంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తొలుగుతున్నాయి. మరికొందరు భక్తులు బెల్లం బదులు చెక్కెర కొనుగోలు చేస్తున్నారు.

మన మహతి న్యూస్
బుధవారం, జనవరి 28, 2026
manamahatinews.com

# భారత్ ఈఈయూ భాగస్వామ్యానికి అవే పునాదులు ఈయూ ప్రతినిధులతో రాజ్‌నాథ్ భేటీ

**న్యూ ఢిల్లీ :** భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య సాంకేతిక, రక్షణ భాగస్వామ్య ఒప్పందం రెండు పక్షాల సంబంధాల్లో కీలక మైలురాయిగా మారిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న రాజకీయ, భద్రతా పరిస్థితుల నడుమ భాగస్వామ్యం భారత్, ఈయూ దేశాలను మరింత దగ్గర చేసేదిగా తెలిపారు. దిల్లీలోని రక్షా మంత్రాలయంలో ఈయూ ప్రతినిధి బృందంతో మంగళవారం సమావేశమైన సందర్భంగా ఆయన పలు వ్యాఖ్యలు చేశారు.ప్రపంచ శాంతి భద్రతల పట్ల మా నిబద్ధతకు ఈయూ విదేశాంగ, భద్రతా విధానాల ప్రతినిధి కాజా కాల్లాస్ నేతృత్వంలో వచ్చిన బృందాన్ని రాజ్‌నాథ్ సింగ్ స్వాగతించారు. ఈ భేటీకి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని చెప్పారు. ఎందుకంటే ఇది భారత గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో జరగడం విశేషమన్నారు. "మీ భారత పర్యటన ఎంతో ప్రత్యేకం. ఇది మా గణతంత్ర దినోత్సవ వేడుకల సమయంలో జరుగుతోంది. ఇది భారత రాజ్యాంగ ప్రయాణానికి, ప్రపంచ శాంతి భద్రతల పట్ల పేర్కొన్నారు.సంబంధాల్లో కొత్త ఉత్సాహంబారత్, ఈయూ దేశాల మధ్య ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, న్యాయపాలన వంటి విలువలే భాగస్వామ్యానికి పునాదులని రక్షణ మంత్రి తెలిపారు. ఆ విలువలను ప్రపంచ భద్రత, సుస్థిర వృద్ధి, సమగ్ర అభివృద్ధిగా మలచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. సాంకేతిక, రక్షణ భాగస్వామ్య ఒప్పందం ఇరు పక్షాల మధ్య ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఆర్థికం, రక్షణ, ప్రజల మధ్య



సంబంధాల్లో కొత్త ఉత్సాహం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ద్వైపాక్షికంగా మరింత సహకారం!ఈ సందర్భంగా కాజా కాల్లాస్ మాట్లాడుతూ, "గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో అద్భుతంగా అనిపించాయి. మా ఆపరేషన్లు కూడా పరేడ్?లో భాగమవడం గర్వకారణం. ఇది మనం కలిసి ఎంత బలంగా పనిచేస్తున్నామో చూపిస్తోంది. భద్రతా, రక్షణ భాగస్వామ్యం ఒక మైలురాయి. ఇకపై ద్వైపాక్షికంగా మరింత సహకారం పెంచుకుందాం" అని అన్నారు.యూరోపియన్ కౌన్సిల్ తెలిపిన వివరాల ప్రకారం, భద్రతా, రక్షణ భాగస్వామ్యాలు యూరప్‌తో పాటు ప్రపంచ శాంతి, భద్రతలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. యూరోపియన్ యూనియన్ -- ఈయూ కాని దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇది కొత్త వేదికగా నిలుస్తుంది.భారత్?, ఈయూ భాగస్వామ్యం అమలులోకి వస్తే, యూరోపియన్ యూనియన్‌తో భద్రత రక్షణ ఒప్పందం కుదుర్చుకోనున్న మూడో ఆసియా దేశంగా భారత్ నిలవనుంది. ఇప్పటికే జపాన్, దక్షిణ కొరియా ఈ తరహా ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ఒప్పందం ద్వారా సముద్ర భద్రత, సైబర్ భద్రత, ఉగ్రవాద నిరోధం, అంతరిక్ష రక్షణ సాంకేతిక రంగాల్లో రెండు పక్షాలు కలిసి పనిచేయ నున్నాయి. ఇకపై యూరోపియన్ యూనియన్ భారత్‌ను కేవలం ఆయుధాల కొనుగోలు చేసే దేశంగా కాకుండా. కొన్ని రంగాల్లో సరఫరాదారుగా, వ్యూహాత్మక భాగస్వామిగా కూడా చూడనుంది. ఇది భారత రక్షణ తయారీ పరిశ్రమకు కొత్త అవకాశాలు తెచ్చిపెట్టనుందని నిపుణులు అభిప్రా యపడుతున్నారు.గత కొంతకాలంగా భారత్ ఈయూ భద్రతా సంబంధాలు బలపడుతున్నాయి. 2025లో యూరోపియన్ కమిషనర్ల బృందం భారత్‌కు వచ్చి భద్రతా చర్చలు జరిపింది. అదే ఏడాది సెప్టెంబర్‌లో యూరోపియన్ రాజకీయ– భద్రతా కమిటీ తొలిసారి ఆసియాకు వచ్చి భారత్‌లో ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించింది. డిసెంబర్ 2025లో భారత రక్షణ తయారీ దారుల బృందం బ్రస్సెల్స్‌లో యూరోపియన్ అధికారులతో సమావేశమైంది. మొత్తంగా, ఖరారుకానున్న భద్రత రక్షణ భాగస్వామ్యం భారత్ యూరోపియన్ యూనియన్ సంబంధాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలకనుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రపంచ భద్రతలో భారత్ పాత్ర మరింత బలపడనుందని విశ్లేషకులు చెబుతున్నారు.

# యాసిడ్ దాడుల వివరాలను మాకు అందజేయాలి



**న్యూ ఢిల్లీ :** యాసిడ్ దాడుల కేసుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. యాసిడ్ దాడుల వివరాలను సంవత్సరాల వారీగా తమకు అందించాలని దేశంలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. అలాగే చార్జిషీట్లు దాఖలైన కేసుల సంఖ్య గురించి కూడా సమాచారం అందించాలని కోరింది. కోర్టు స్థాయిలో విచారణలో ఉన్న, పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య గురించి కూడా సమాచారం ఇవ్వాలని పేర్కొంది"హైకోర్టులు సహా అప్పీలేట్ కోర్టులలో దాఖలైన అప్పీళ్ల సంఖ్య గురించి సమాచారం అందించాలి. యాసిడ్ దాడి బాధితుల అర్హత, వైవాహిక స్థితి, చికిత్స, పునరావాసం వంటి వివరాలను అందించాలి. బాధితులను యాసిడ్ తాగమని బలవంతం చేసిన కేసుల వివరాలను సమర్పించాలి " అని సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది

# భోగాపురానికి గుడ్ న్యూస్

**న్యూఢిల్లీ, జనవరి 27:** బ్రెజిల్ విమాన తయారీ సంస్థ ఎంబ్రాయర్ భారత్?లో విమానాల తయారీకి రంగం సిద్ధం చేసుకుంటోంది. అందుకోసం అదానీ, ఎంబ్రాయర్‌ల మధ్య కీలక సహకార ఒప్పందంకుదిరింది. ఈ ఒప్పందంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్, గుజరాత్‌లలో తయారీ యూనిట్?లను ఈ ఎంబ్రాయర్ సంస్థ నెలకొల్పనుంది.దీంతో భోగాపురంలో ఎంబ్రాయర్ చేత యూనిట్ ఏర్పాటు చేయించేందుకు ఏపీ ప్రయత్నిస్తోంది. భూమితో పాటు మౌలిక సదుపాయాలనూ కల్పిస్తామని ఎంబ్రాయర్‌కు ఏపీ ప్రభుత్వం ఆఫర్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో భోగాపురంలో మెయింటెనెన్స్ రిపేర్ అండ్ ఓవర్‌హాల్(ఎంఆర్ఓ), ఏరోస్పేస్ క్లస్టర్లను సైతం ఏర్పాటు చేసే అవకాశం ఉంది. బ్రెజిల్‌కు చెందిన ఈ




ఎంబ్రాయర్.. చిన్న, మధ్యస్థ ప్యాసింజర్ విమానాలతో పాటు సైనిక, ట్రాన్స్‌పోర్ట్ విమానాలనూ తయారు చేస్తోంది.మరోవైపు.. భోగాపురం ఎయిర్‌పోర్ట్ మరి కొద్దిరోజుల్లో ప్రారంభం కానుంది. అందుకు సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. జనవరి 4న ఈ ఎయిర్?పోర్టులో తొలి విమానం ల్యాండ్ అయింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ ఛైర్మన్ సహా పలువురు ఉన్నతాధికారులు భోగాపురం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు.ఈ సందర్భంగా వీరికి జిల్లా ఉన్నతాధికారులతో పాటు విమానయాన సంస్థ అధికారులు నాడు ఘన స్వాగతం పలికారు. అత్యాధునిక టెక్నాలజీతో భోగాపురం ఎయిర్?పోర్ట్?ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే 96 శాతం ఎయిర్‌పోర్ట్ పూర్తయిందని జీఎంఆర్ సంస్థ వెల్లడించింది. జూన్ 26న ఈ ఎయిర్?పోర్ట్?ను ప్రారంభించనున్నారు.

# బద్రీనాథ్ ఆలయాన్ని కమ్మేసిన మంచు దుప్పటి



**హిమాచల్ ప్రదేశ్ :** ఉత్తరాదిన పలు ప్రాంతాల్లో మంచు వర్షం కురుస్తోంది. జమ్ము కశ్మీర్, హిల్ స్టేషన్‌గా పేరుగాంచిన హిమాచల్ ప్రదేశ్ తోపాటు ఉత్తరాఖండ్‌లో మంచు వర్షం భారీగా కురుస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచు కారణంగా ఆయా రాష్ట్రాల్లోని పలు ప్రధాన మారా ్ల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడి.. జనజీవనం స్తంభించిపోయింది.ఉత్తరాఖండ్?లో చమోలీ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం బద్రీనాథ్ ఆలయాన్ని మంచు దుప్పటి కమ్మేసింది. ఆలయంపై తెల్లటి దుప్పటి పరిచారా.. అన్నట్టుగా ఉన్న మంచు విజువల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రాంతాలను మంచు కప్పేస్తుండగా.. గడ్డకట్టే చలిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు అఖిలపక్ష భేటీ


**న్యూఢిల్లీ, జనవరి 27:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం 11 గంటలకు న్యూఢిల్లీలో అఖిలపక్ష భేటీ జరగనుంది. పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లోని ప్రధాన కమిటీ హాల్‌లో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి లోక్‌సభ, రాజ్యసభల్లోని వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్లు హాజరు కానున్నారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు.. ఈ అఖిల పక్ష సమావేశాన్ని సమన్వయ పరచను న్నారు.ఈ ఏడాది పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రెండు దశల్లో జరగనున్నాయి. జనవరి 28న తొలి దశ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇవి ఫిబ్రవరి 13 వరకు కొనసాగనున్నాయి. రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 9



నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. బుధవారం ప్రారంభమయ్యే ఈ బడ్జెట్ సమావేశాలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. ఇక ఫిబ్రవరి 1న పార్లమెంట్?లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.ఈ అఖిల పక్ష భేటీలో ఆమోదించాల్సిన బిల్లులు, శాసనాలు, అజెండాలపై చర్చించనున్నారు. అయితే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టే రోజు ఆదివారం వచ్చింది. ఆ రోజు దేశవ్యాప్తంగా అన్ని సంస్థలకు సెలవు ఉంటుంది. అలాంటిది.. ఆ రోజు బడ్జెట్?ను విత్త మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఇది పార్లమెంట్ చరిత్రలో అరుదైన ఘటన అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# రైల్వే శాఖతో పోరాడి విజయం సాధించిన విద్యార్థిని

**ఉత్తర్‌ప్రదేశ్ జనవరి27:** నిత్యం రైళ్లలో ఎంతో మంది ప్రయాణం చేస్తుంటారు. అయితే తరచూ రైళ్ల ఆలస్యం కారణంగా చాలా మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. కొన్నిసార్లు ఇలా రైలు ఆలస్యం కావడం కొందరి జీవితాలను తలకిందులు చేస్తుంది. అచ్చం అలాంటి పరిస్థితే ఓ విద్యార్థినికి ఎదురైంది. ఎంట్రెన్స్ పరీక్ష కోసం ఓ విద్యార్థిని ఏడాదిపాటు పడిన శ్రమ వృథా అయింది. న్యాయం కోసం ఆమె ఏకంగా రైల్వే శాఖపైనే పోరాటానికి దిగింది. ఏడేళ్ల పాటు పోరాటం చేసి.. చివరకు విజయం సాధించింది. రైల్వే నుంచి రూ.9 లక్షల పరిహారం పొందింది. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లో చోటుచేసుకుంది. అసలు ఈ విద్యార్థిని స్టోరీ ఏమిటో తెలుసుకుందాం.. యూపీలోని బస్తీ జిల్లాకు చెందిన సమృద్ధి అనే విద్యార్థిని 2018 మే7 బీఎస్సీ బయోటెక్నాలజీ ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు ఇంటర్‌సిటీ సూపర్‌ఫాస్ట్ రైలుకు టికెట్ బుక్ చేసుకుంది. బస్తీ జిల్లా నుంచి ఆ రైలు ఉదయం 11 గంటలకు లఖ్‌నవూకు రావాల్సి ఉంది. కానీ రెండున్నర గంటలు ఆలస్యమై మధ్యాహ్నం 1:30 గంటలకు చేరింది. అయితే పరీక్షా కేంద్రంలో మధ్యాహ్నం 12.30 గంటల వరకే అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. దీంతో సదరు విద్యార్థిని ఆ పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోయింది. తీవ్ర మనోవేదన గురైన ఆమె.. న్యాయ పోరాటానికి దిగింది. రైలు ఆలస్యం కారణంగా పరీక్ష రాయకపోవడంతో తాను ఏడాది కాలాన్ని నష్టపోయానంటూ జిల్లా వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది.



# ఐసీఈ ఏజెంట్ల కాల్పుల్లో ఇద్దరు అమెరికన్ల మృతి స్వరం మార్చిన ట్రంప్

**అమెరిక:** డొనాల్డ్ ట్రంప్ సర్కారు నిరంకుశ విధానాల వల్ల అమెరికన్ పౌరులూ ప్రాణాలను కోల్పోతున్నారు! అక్రమ వలసదారులను నియంత్రించి, దేశం నుంచి సాగనంపే చర్యల్లో భాగంగా ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) ఏజెంట్లకు ట్రంప్ ప్రభుత్వం విపరీతమైన స్వేచ్ఛను ఇచ్చింది. ఈ స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తూ మిన్నెసోటా రాష్ట్రంలోని మిన్నెపోలిస్ నగరంలో ఐసీఈ ఏజెంట్లు జరిపిన విచక్షణారహిత కాల్పుల్లో జనవరిలో ఇప్పటిదాకా ఇద్దరు అమెరికన్ పౌరులు చనిపోయారు. జనవరి 7న రేనీ నికోల్ గుడ్ అనే 37 ఏళ్ల మహిళ, జనవరి 24న అలెక్స్ ప్రెట్టీ అనే 37 ఏళ్ల యువకుడు ప్రాణాలను కోల్పోయారు.ఈ వరుస ఘటనలతో ట్రంప్ సర్కారుపై అమెరికన్లలో ఆగ్రహం పెరుగుతోంది. దీన్ని గుర్తించిన ప్రెసిడెంట్ ట్రంప్ దిద్దుబాటు చర్యలను మొదలుపెట్టారు. నిన్నటిదాకా మిన్నెసోటా గవర్నర్, విపక్ష డెమొక్రటిక్ పార్టీ నేత టిమోతి జేమ్స్ వాల్జ్?ను తిడుతూ వచ్చిన ట్రంప్, ఇప్పుడు లా అండ్ ఆర్డర్ కోసం ఆయనతో కలిసి పనిచేస్తానని అంటున్నారు. మరోవైపు ట్రంప్ సర్కారులోని మంత్రులు, ఉన్నతాధికారులు మిన్నెపోలిస్ నగరంలో పరిస్థితులు అదుపు తప్పడానికి విపక్ష డెమొక్రాట్లే కారణమని ఆరోపిస్తున్నారు.మిన్నెపోలిస్ నగరంలో అసలేం జరుగుతోంది మిన్నెపోలిస్ నగరంలో పరిస్థితి ఎందుకు అదుపు తప్పుతోంది అక్రమ వలసదారులను కంట్రోల్ చేయాల్సిన ఐసీఈ ఏజెంట్లు అమెరికన్ పౌరులపైకి ఎందుకు కాల్పులు జరుపుతున్నారు అనేది తెలియాలంటే మనం కొన్ని విషయాలను తెలుసుకోవాలి. ఆపరేషన్ మెట్రో సర్జ్‌ను 2025 డిసెంబరులో డొనాల్డ్ ట్రంప్ సర్కారు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా అక్రమ వలసదారులను గుర్తించి వారివారి స్వదేశాలకు పంపించేందుకు దాదాపు 4వేల మంది ఐసీఈ ఫెడరల్ ఏజెంట్లను మిన్నెసోటా రాష్ట్రానికి పంపింది.అయితే మిన్నెసోటా రాష్ట్రంలో విపక్ష డెమొక్రటిక్ పార్టీ అధికారంలో ఉంది. ఇక్కడి గవర్నర్?గా విపక్ష




నేత టిమోతి జేమ్స్ వాల్జ్? వ్యవహరిస్తున్నారు. దీంతో ట్రంప్ పంపిన 4వేల మంది ఫెడరల్ ఏజెంట్లకు క్షేత్రస్థాయిలో స్థానిక అధికారుల నుంచి సరైన సహకారం లభించడం లేదు. స్థానిక అమెరికన్లు స్వచ్ఛంద సంస్థల వలంటీర్లు, స్వచ్ఛంద లీగల్ అబ్జర్వర్లుగా వ్యవహరిస్తూ వలసదారులకు తమవంతు సహాయ సహకారాలను అందిస్తున్నారు. ఈక్రమంలోనే ట్రంప్ పంపిన ఐసీఈ ఫెడరల్ ఏజెంట్లకు, వలంటీర్లు, లీగల్ అబ్జర్వర్లుగా వ్యవహరిస్తున్న అమెరికన్ పౌరులకు మధ్య వాగ్వాదాలు జరుగుతున్నాయి. జనవరి 7న ఐసీఈ ఫెడరల్ ఏజెంట్ల కాల్పుల్లో చనిపోయిన రేనీ నికోల్ గుడ్ కూడా ఒక లీగల్ అబ్జర్వర్?గా వలసదారులకు సహాయ సహకారాలను అందించారు. జనవరి 24న ఐసీఈ ఫెడరల్ ఏజెంట్ల కాల్పుల్లో చనిపోయిన అలెక్స్ ప్రెట్టీ సైతం లీగల్ అబ్జర్వర్‌గా వలసదారులకు చేయూతను ఇచ్చారు.ట్రంప్ స్వరం ఎందుకు మారింది ఆపరేషన్ మెట్రో సర్జ్ మొదలుపెట్టిన నాటి నుంచి మిన్నెసోటా గవర్నర్, విపక్ష నేత టిమోతి జేమ్స్ వాల్జ్??పై ప్రెసిడెంట్ ట్రంప్ తీవ్రంగా మండిపడుతున్నారు. ఐసీఈ ఫెడరల్ ఏజెంట్లకు క్షేత్రస్థాయిలో సరైన సహకారాన్ని అందించడం లేదంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. మిన్నెసోటా రాష్ట్రంలో ఐసీఈ ఏజెంట్ల కాల్పుల్లో జనవరి నెలలో ఇప్పటిదాకా ఇద్దరు అమెరికన్లు(రేనీ నికోల్ గుడ్, అలెక్స్ ప్రెట్టీ) చనిపోయారు. ఈ రెండు ఘటనలూ మిన్నెపోలిస్ నగరంలోనే చోటుచేసుకున్నాయి. ఏజెంట్ల కాల్పులు, అమెరికన్ల మరణాలు ఆగకుంటే ట్రంప్ సర్కారుపై ప్రజా వ్యతిరేకత పెరిగే అవకాశం ఉంది. దీని ప్రతికూల ప్రభావం ఈ ఏడాది నవంబరులో జరగనున్న అమెరికా మిడ్ టర్మ్ ఎన్నికలపై పడే ఛాన్స్ ఉంది. అందుకే ట్రంప్ ఇప్పుడు అలర్ట్ అయ్యారు. మిన్నెసోటా గవర్నర్ జేమ్స్ వాల్జ్‌పై వ్యాఖ్యలు చేసే విషయంలో ఆయన స్వరాన్ని మార్చారు. జేమ్స్ వాల్జ్‌తో కలిసి పనిచేస్తానని, అమెరికన్లకు భద్రత కల్పిస్తానని ట్రంప్ సోమవారం(జనవరి 26న) ప్రకటించారు. తాను జేమ్స్ వాల్జ్‌తో ఫోన్‌లో మాట్లాడానని, తాజా పరిణామాలపై ఇద్దరి అభిప్రాయం ఒకేలా ఉందన్నారు.ఆ వివాదాస్పద కమాండర్‌కు చెక్‌మిన్నెసోటా రాష్ట్రంలో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు బార్డర్ జార్ టామ్ హోమన్‌ను పంపుతున్నానని ప్రెసిడెంట్ ట్రంప్ వెల్లడించారు. మిన్నెపోలిస్ నగరంలో ఐసీఈ ఏజెంట్ల ఓవర్ యాక్షన్ వెనుక సీనియర్ బార్డర్ పెట్రోల్ కమాండర్ గ్రెగ్ బోవినో ఉన్నారని గుర్తించారు. దీంతో గ్రెగ్ బోవినో సహా పలువురు ఐసీఈ ఏజెంట్లను మిన్నెపోలిస్ నుంచి వెనక్కి వచ్చేయాలని ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో ఆపరేషన్ మెట్రో సర్జ్ వల్ల తన సర్కారుకు నష్టమే తప్ప, లాభం జరగడం లేదనే భావనకు అమెరికా ప్రెసిడెంట్ వచ్చి ఉంటారనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఒకవేళ అమెరికన్లపై ఐసీఈ ఏజెంట్ల కాల్పులను సమర్థిస్తే, మిడ్ టర్మ్ ఎన్నికల్లో భారీ నష్టం జరుగుతుందనే అంశాన్ని ట్రంప్ గుర్తించారని అంటున్నారు.

# నా ప్రాణాలకు ముప్పు ఉంది షకీల్ అహ్మద్

**పాట్నా:** యువజన కాంగ్రెస్ కార్యకర్తల నుంచి తన ప్రాణాలకు ముప్పు ఉందని, పాట్నా, మధుబనిలోని తన ఇళ్లను టార్గెట్ చేయాలని కార్యకర్తలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలిచ్చిందని ఆ పార్టీ మాజీ నేత షకీల్ అహ్మద్ ఆరోపించారు. దీంతో పాట్నాలోని ఆయన నివాసాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసారు. జనవరి 27న తన ఇంటిపై దాడికి ప్లాన్ చేసినట్టు కొందరు కాంగ్రెస్ పార్టీ సన్నిహితులు చెప్పారని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తెలిపారు. తన వాదనకు సాక్ష్యంగా వాట్సాప్ మెసేజ్‌లను కూడా ఆయన పోస్ట్ చేశారు.పార్టీలో పూర్తి అథారిటీ రాహుల్‌దేనని, తన ఇంటిపై దాడులకు ఆయన అనుమతించారని అహ్మద్ ఆరోపించారు. రాహుల్‌ను అమిత్‌షా ప్రతిరోజూ విమర్శిస్తుంటారని, వాటిపై రాహుల్ ఎందుకు స్పందించరని నిలదీసారు. పైగా తాను ఇప్పుడు కాంగ్రెస్?లో కూడా లేనని చెప్పారు. ఇటీవల తాను కాంగ్రెస్?ను వదిలిపెట్టినప్పటికీ ఆ పార్టీపై తనకెలాంటి శత్రుత్వం లేదని, తాను పార్టీ మద్దతుదారుగానే ఉంటానని తెలిపారు. ఏ పార్టీలోనూ చేరే ఆలోచన లేదని కూడా వివరణ ఇచ్చారు. తన చివరి ఓటు కూడా కాంగ్రెస్‌కే పడుతుందని చెప్పారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com